ASIAN AMERICANS
ADVANCING JUSTICE
ASIAN LAW CAUCUS

## తెలుగు – భాష శాంటా క్లారా కౌంటీ ఓటర్లకు సహకారం

**ఇంటి నుండి ఓటు వేయడం**
ఎన్నికల రోజు కంటే ముందు, మెయిల్ ద్వారా అనువదించబడిన మెటీరియల్‌ను మీరు అందుకోవచ్చు. అనువదించబడిన మెటీరియల్‌ను అందుకోవడానికి, మీ భాషా ప్రాధాన్యతలను https://voterstatus.sos.ca.gov పై నవీకరించండి లేదా ఎన్నికల కార్యాలయానికి (866-430-8683) కాల్ చేయండి.
మీకు **తెలుగులో** వనరులు కావాలంటే, అనువదించబడిన "ప్రతిరూప" బ్యాలెట్‌ను మెయిల్‌లో అందుకోవాలని కోరవచ్చు. ఈ అనువదించబడిన నమూనా బ్యాలెట్, మీ ఆంగ్ల బ్యాలెట్‌ను నింపడానికి మరియు అర్థం చేసుకోడానికి మీకు సహాయపడుతుంది. (మీరు వాస్తవంగా ప్రతిరూప బ్యాలెట్ పై ఓటు వేయలేరు). మీ ప్రాంతానికి అందుబాటులో ఉంటే, అది మీకు ఉచితంగా పంపబడుతుంది.

మీ ప్రాధాన్యతా భాషలో బ్యాలెట్ లేదా మెటీరియల్‌ను మీరు అందుకోకపోతే, ఎన్నికల కార్యాలయానికి ఫోన్ చేయండి.

**వ్యక్తిగతంగా ఓటు వేయడం**
మీరు వ్యక్తిగతంగా ఓటు కేంద్రంలో ఓటు వేస్తున్నట్లు అయితే, మౌఖిక సహాయాన్ని ఉపయోగించవచ్చు. **ఓటు వేయడంలో సహాయం కొరకు ఇద్దరు వ్యక్తుల వరకూ వెంట తెచ్చుకోవడానికి** అనుమతిస్తారు, కానీ వారు మీ యజమాని లేదా యూనియన్‌కు ప్రాతినిధ్యం వహించకూడదు. కుటుంబ సభ్యుడిని లేదా స్నేహితుడిని తీసుకురండి!

మీ ఓటు కేంద్రంలో ద్విభాషా ఎన్నికల వర్కర్లు అందుబాటులో ఉంటే, వారు ఏ భాషలు మాట్లాడతారో సూచించేలా **బ్యాడ్జి, రిబ్బన్ లేదా స్టిక్కర్‌ను ధరించి ఉండాలి**.

**మీరు వ్యక్తిగతంగా ఒక ఓటు కేంద్రంలో ఓటు వేస్తున్నట్లు అయితే, మీరు ఓటు రిజిస్టర్ చేసుకున్న ప్రాంతంలో తెలుగులోకి అనువదించబడిన "ప్రతిరూప" బ్యాలెట్ అందుబాటులో ఉంటే దానిని మీరు ఉపయోగించవచ్చు**. మీరు ప్రతిరూప బ్యాలట్ పై ఓటు వేయరు, కాని ఆంగ్ల-భాషలో ఉండే బ్యాలట్‌ను నింపడంలో సహాయపడేందుకు రిఫరెన్స్‌గా దీనిని ఉపయోగిస్తారు. ఓటు కేంద్రాలలో స్పష్టంగా ప్రదర్శించబడిన అందుబాటులో ఉన్న అనువదించబడిన ప్రతిరూప బ్యాలెట్లను మీరు కనుగొనాలి. మీకు సహాయపడటానికి ఓటింగ్ బూత్‌లోకి తీసుకువెళ్లడానికి కాపీలు ఉండాలి. మీకు తగిన ప్రతిరూప బ్యాలెట్‌ను కనుగొనడంలో సహాయపడమని సిబ్బందిని అడగండి.

**ఓటింగ్ సమయంలో ఏవైనా సమస్యలను ఎదుర్కొంటే, కౌంటీ ఎన్నికల కార్యాలయాన్ని 866-430-8683 పై సంప్రదించండి లేదా సహాయం కొరకు** 888-API-VOTE (888-274-8683) **ని సంప్రదించండి.**